


# సీఎం కేసీఆర్ పీఎం కావడం ఖాయం

- చాయ్ వాలా పీఎం అయినప్పుడు కేసీఆర్ పీఎం కాకుడదా
- బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ పార్టీగా నిలుస్తుంది
- బిఆర్ ఎస్ జాతీయ రాజకీయాల్లో కొత్త మలుపు రాబోతుంది
- అన్ని పార్టీలు కేసీఆర్ వైపు చూస్తున్నారు
- భవిష్యత్ మాదే..దేశ ప్రజలందరు మావైపే
- గాంధీని చంపిన గాడ్సేను పూజిస్తున్నారు
- గాంధీని సర్వత్ర విమ్మర్శిస్తున్నారు
- అలాంటి వాళ్ళకు బుద్ది చెప్పేందుకే కేసీఆర్ బీఆర్ఎస్ పెట్టారు
- విలేకర్ల సమావేశంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** తెలంగాణ రథసారథుడు దేశానికి ప్రధాని కావడం ఖాయమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. గురువారం ఖమ్మంలోని వీడీవోస్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేతుల మీదగా అవిర్భవించిన భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ను ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ పార్టీ తరుపున స్వాగతిస్తున్నామని, హర్షం వ్యక్తం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పార్టీని ప్రకటించిన సీఎం కేసీఆర్ కు అభినందనలు తెలిపారు. దొరికనదాన్నల్లా అమ్మే ప్రధాని కాదు,ప్రజలపై భారం మోపే ప్రధాని కాదు దేశానికి కావాల్సింది, ప్రజల సమస్యలను పరిష్కరించే నాయకుడు కావాలి, దేశసంపదను పెంచే నాయకుడు కావాలని, ఆ నాయకత్వం ఉన్న సీఎం కేసీఆర్ భారతదేశానికి ప్రధానమంత్రి కాగలడని మంత్రి పువ్వాడ తెలిపారు. దేశ ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించాలి కోరారు. చాయ్ వాలా ప్రధాని అయ్యి చాయి అమ్ముకునే వాళ్లే బతకలేనట్లుగా చేశారని, తెలంగాణ ముఖ్యమంత్రి అతిసామాన్యుడికి కూడా అనేక పథకాల పేరిట బతుకునిచ్చారని అన్నారు. చాయ్ వాలా ప్రధాని అవ్వంగా లేదు కానీ ప్రజల శ్రేయస్సు కోరే కేసీఆర్ ప్రధాని ఎందుకు కాకూడదో ప్రతిపక్ష,అధికార పార్టీలకే తెలవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు జాతీయస్థాయిలో టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను అమలు చేసే సదుద్దేశంతో, దేశంలో బిజెపి కేంద్ర పాలకుల నిర్ణయాలతో కొనసాగుతున్న నిరంకుశ పాలనను అంతమొందించేందుకు జాతీయ పార్టీగా బీఆర్ఎస్ ను




ప్రకటించడం జరిగిందన్నారు. బిజెపి నాయకులు దేశ ప్రజలను తమ డొల్ల మాటలతో గుజరాత్ ను రోల్ మోడల్ గా చిత్రీకరిస్తూ బోగస్ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచాయని రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి అవసరమవుతాయని అన్నారు. ఆ పథకాలు యావత్ దేశంలో అమలు కావాలని యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ఇక బిఆర్ ఎస్ పార్టీ గా మారిందని, ఆ పార్టీకి కేసీఆరే జాతీయ పార్టీ అధ్యక్షుడు గా ఉంటారని అన్నారు. దేశంలో మతం పేరుతో, కులం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. గాంధీని చంపిన గాడ్సే ను పూజిస్తున్నారని అన్నారు. బుల్ డోజర్ పేరుతో రాజకీయ పార్టీలు ను దారిలో పెట్టుకుని ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. ఈడి దాడులు పెరిగాయి. దాడులతో దారిలోకి తెచ్చుకోవాలని అనుకుంటున్నారని,ఆయన దాడులకు ఎవరు భయపడేదిలేదని అన్నారు. దేశంలో కేసీఆర్ జాతీయ రాజకీయాలలో కీలకంగా మారుతారని, రాబోయే రోజుల్లో అనుకూల వాతావరణం ఉంటుందని అన్నారు. తెలంగాణ లో పచ్చని పైర్లు, రోడ్లు బాగా ఉన్నాయని, తెలంగాణ అభివద్దిని దేశమంతా కోరుకుంటుందన్నారు. మహారాష్ట్ర లో పచ్చని పైర్లు లేవు...రైతుల ఆత్మహత్య లు పెరిగాయని, కర్ణాటక లో కూడా దళితుల మీద దాడులు పెరిగాయని గుర్తు చేశారు. ఆ రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యమే లేదని, ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును సచివాలయం కు పెట్టుకున్నామని, పార్లమెంటు కు అంబేద్కర్ పేరు పెట్టమంటే కనీసం మాట్లాడ లేదని ఆరోపించారు. దేవ గౌడ, కుమార్ స్వామి లాంటి నేతలు తెలంగాణ మోడల్ అంటున్నారని, గుజరాత్ లో కరెంటు కోతలు ఉన్నాయి... రైతుల ఆత్మహత్య లు పెరిగాయని అన్నారు. తెలంగాణలో నాణ్యమైన 24గంటల కరెంట్ ఇస్తున్నామని, బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలో 24గంటల కరెంట్ లేదన్నారు. అందుకే దేశ ప్రజలందరు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, వివిధ పార్టీలు కూడా సీఎం కేసీఆర్ పెట్టిన బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నాయని అన్నారు. కచ్చితంగా దేశంలో బీఆర్ఎస్ సక్సెస్ అవుతుందని, కేసీఆర్ ప్రధాని అవ్వడం ఖాయమన్నారు. మేమంతా జాతీయ పార్టీ నాయకులమని, సీఎం కేసీఆర్ నాకు ఏ బాధ్యత ఇచ్చిన పనిచేసేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. కేంద్రమంత్రిగా భవిష్యత్ లో చూడోచ్చా..? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేను లోకల్ నాయకుడ్ని అని, జాతీయ నాయకత్వం పై సీఎం కేసీఆర్ చూసుకుంటారని తెలిపారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఆయన వల్ల కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు.ద

బీఆర్ఎస్ బీజేపీకి ప్రత్యామ్నయమా, కాంగ్రెస్ కు ప్రత్యామ్నయమా అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు స్పందించిన మంత్రి మాట్లాడుతూ మాకు మీమే ప్రత్యామ్నయమని, ప్రజలందరు మా వైపు చూస్తున్నారని, సీఎం కేసీఆర్ పాలన వైపు చూస్తున్నారని, సీఎం కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, విత్తనాభివద్ది సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పూనకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర కమిటీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు హాజరైయ్యారు.

## భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా శవర్నవరాత్రి వేడుకలు

**మణుగూరు, అక్టోబర్ 06, (విజయం న్యూస్):** దసరా సందర్భంగా శరన్నవరాత్రులను మణుగూరు మున్సిపాలిటీ భగత్ సింగ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని శైలపుత్రి, బాలా త్రిపుర సుందరి, చంద్రఘంటాదేవి, కూష్మాండ దేవి, స్కందమాత, కాత్యాయని, కాలరాత్రి, మహాగౌరి, సిద్దిధాత్రి అవతారాలలో అలంకరించి భక్తిశ్రద్దలతో పూజించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా అమ్మవారి శరన్నవరాత్రుల వేడుకలను నిర్వహిస్తూ అమ్మ వారి కృపకు పాత్రులవుతున్నారు. గురువారం నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు కార్యక్రమాన్ని ఆనంద ఉత్సాహాలతో నిర్వహించారు. పెద్ద చిన్న తేడా లేకుండా డోలు, వాయిద్యాలకు నృత్యాలు చేస్తూ అమ్మవారిని భగత్ సింగ్ నగర్ వీధుల్లో ఊరేగించారు. అనంతరం కొండాయిగూడెం పుష్కర ఘాట్ వద్ద అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ వీధి కమిటీ సభ్యులు జే. అవినాష్, బి నరేష్, బి హరీష్, ఎస్ కే జానీ, ఎస్ కె సుభాని, సిహెచ్ ఉదయ్, ఎర్ర రేవంత్ కుమార్, పద్మ , నాగమణి, సాయి జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.




## అమ్మగా ఇల్లందు ఎమ్మెల్యే

- పండంటి బిడ్డకు జన్మనిచ్చిన హరిప్రియనాయక్
- ఇల్లందులోని రాహుస్ ప్రైవేట్ ఆసుపత్రిలో కాన్పు..
- అభినందించిన మంత్రి, ఎమ్మెల్యేలు

**ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ దసరా రోజున పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. చాలా రోజుల తరువాత బిడ్డకు జన్మనించిన ఆమె చాలా సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె సోమవారం పెయిన్స్ వస్తున్న క్రమంలో ఇల్లందులోని రాహుస్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా దసరా పర్వదినం రోజున పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తల్లి అయిన సంగతి తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు. ఆసుపత్రిలో డెలివరీ అయినా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మహబూబాద్ ఎంపీ కవిత, జడ్పీచైర్మన్ కోరం కనకయ్య పోన్ చేసి అభినందించారు. తల్లి బిడ్డ ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.





## ఎక్కడి నీళ్లు అక్కడే

- వర్షం రాకతో ఇక్కట్లు
- ఏన్కూరులో ఇదీ పరిస్థితి

**ఏన్కూరు, అక్టోబర్ 6(విజయం న్యూస్):** ఏన్కూరు ప్రధాన రోడ్డు వెంట ఎక్కడ నీళ్లు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్డును వెడల్పు చేసే క్రమంలో సుమారు 2 నెలల క్రితం మండల పరిషత్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారుల సహకారంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారుల దుకాణాలు తొలగించారు. ఇప్పటివరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ సిస్టం లేకపోవడంతో ఎక్కడి నీళ్లు అక్కడే నిలిచిపోతున్నాయి. వర్షం వచ్చినప్పుడల్లా నీళ్లు నిలిచిపోతుండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా చేసిన పనులు అస్తవ్యస్తంగా జరగడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇది ఇలా ఉంటే కొంతమంది వ్యాపారులు, స్థానికులు తమ సొంత ఖర్చుతో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం కోసమెరుపు.



# మొండికుంట గ్రామంలో ఘనంగా దసరా వేడుకలు

**అశ్వాపురం, అక్టోబర్ 06(విజయం న్యూస్):** అశ్వాపురం మండల వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొండికుంట గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో భక్తులంతా పెద్దసంఖ్యలో బొడ్రాయి వద్ద జమ్మి పూజను నిర్వహించి ఆ తర్వాత భక్తులు ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణానికి చేరు కొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక మందుగుండు సామాగ్రితో నిపుణుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన రావణాసురుడి 50 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని వదించే కార్యక్రమాన్ని అత్యంత కన్నులపండుగగా నిర్వహించారు. దేశ విదేశాల్లో నివాసం ఉండే మొండికుంట గ్రామానికి చెందిన ఎన్నారైలు కూడా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్, సొసైటీ డైరెక్టర్ కాసరబాద సందీప్, ఎక్స్ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జాలి రామకృష్ణారెడ్డి, తూము సత్యం, కళాధర్ ,పర్వత నరేష్, సతీష్, నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, కమటం వెంకన్న, ముస్కు శ్రీనివాసరెడ్డి, పాటి మన్మధ రెడ్డి, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- మరోకరి గాయాలు
- కేసు నమోదు చేసిన పోలీసులు



**కూసుమంచి, సెప్టెంబర్ 6(విజయంన్యూస్):** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరోకరు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం కూసుమంచి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం, గైగొళ్లపల్లి పంచాయతీ చింతలతండాకు చెందిన వీరన్న(45) , మరోకరితో కలిసి తన మోటర్ సైకిల్ పై కూసుమంచికి బయలుదేరాడు. మార్గమద్యలోని కూసుమంచి గ్రామంలో మోటర్ సైకిల్ అదుపుతప్పి కిందపడిపోయింది. దీంతో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న వీరన్న అక్కడిక్కడే మృతి చెందగా, గాయపడిన క్షతగాత్రుడ్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నందీఫ్ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకోగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**పోలీసులపై తిరగబడిన జనం**

కూసుమంచి మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరన్న వ్యక్తి తీవ్రంగా గాయపడి ఉండగా స్థానికులు 108 వాహనానికి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గంటన్నర సమయం అయినప్పటికీ పోలీసులు, అంబులెన్స్ రాకపోవడం వలన వీరన్న చనిపోయాడు. దీంతో స్థానికులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడకు వచ్చిన ఏఎస్ ఐ, కానిస్టేబుల్ పై పోలీసులపై స్థానికులు మండిపడ్డారు. మీ వల్లనే క్షతగాత్రుడు చనిపోయాడని, దీనికి మీరే బాధ్యత తీసుకోవాలని పోలీసులను నిలదీశారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి ఎస్ ఐ నందీప్ సంఘటన స్థలానికి వచ్చి స్థానికులతో మాట్లాడి నచ్చజెప్పి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

- జోరు వానలో సైతం అంబరాన్ని అంటిన సంబరాలు
- మొరంపల్లి బంజార, రెడ్డి పాలెంలో అంబరాన్ని అంటిన సంబరాలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 06(విజయం న్యూస్):** బూర్గంపాడు మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పాత గొమ్మూరు ఇసుక ర్యాంపు ఘాట్ వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్లో బుధవారం విజయదశమి సంద ర్భంగా ఘనంగా బతుకమ్మలు నిమజ్జనం ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా స్థానిక సర్పంచ్ శ్రావణి ఉపసర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ లక్ష్మి, పాలకవర్గంల ఆధ్వర్యంలో మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారికేట్లు లైటింగ్ ఏర్పాటు చేశారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు నుంచి నాగినేని ప్రోలు గ్రామంలో పాత గొమ్మూరు ర్యాంపు వద్ద విజయదశమి రోజు ఘనంగా బతుకమ్మ పూల పండుగ నిర్వహిస్తూ వస్తున్నారు.గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జోరు వానని సైతం లెక్కచేయకుండా విజయవంతం చేశారు. ఘాటు వద్ద అతనిపై రమణారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు పంచాయతీ ఆధ్వర్యంలో రెస్క్యూటివ్ ను ఏర్పాటు చేసింది ఇటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి దసరా ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా జిఎం దంపతులు

- దసరా ఉత్సవాల సందర్భంగా వెల్లి విరిసిన మత సామరస్యం.
- సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చాయ్ బిస్కెట్స్ స్టాల్ ప్రారంభించిన సింగరేణి ఏరియా జిఎం దంపతులు.

**మణుగూరు రూరల్ అక్టోబర్ 6(విజయం న్యూస్):** దసరా ఉత్సవాల రామ్ లీలా కార్యక్రమం సందర్భంగా బుధవారం రాత్రి భద్రాద్రి స్టేడి యంలో ఏరియా సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసి



యేషన్ ఆధ్వర్యంలో ప్రేక్షకుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత చాయ్ బిస్కెట్స్ స్టాల్ ను ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి సునీత రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం భారతీయ సంస్కృతి అని సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరో అడుగు ముందుకేసి దసరా ఉత్సవాల రామ్ లీలా కార్యక్రమం సందర్భంగా ప్రేక్షకుల కోసం ఉచిత చాయ్ బిస్కెట్ ఏర్పాటు చేయటం అభినందనీయమని కొనియాడారు. ఇలా ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకోవడం కన్నా మించిన మత సామరస్యం ఏముంటుందని అన్నారు. దసరా ఉత్సవాలతోపాటు సింగరేణి డే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, తదితర వేడుకల సందర్భంగా కూడా భద్రాద్రి స్టేడియంలో ఉచిత చాయ్ బిస్కెట్ ఏర్పాటు చేస్తున్నారని వీటితోపాటు కుల మతాలకు అతీతంగా ఏరియాలో పలు పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారని ముస్లిమ్స్ ఎంప్లాయిస్ ప్రత్యేకతలను నాయకులు జిఎం దంపతులకు వివరించారు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ప్రభాకర్ రావు, లలిత్ కుమార్, అనిత దంపతులు, నాగేశ్వరరావు,ఫిట్జ్ రాల్డ్, మాలోత్ రాముదు లీల దంపతులు, ఎస్ రమేష్ ఎం లింగ బాబు, షబిరుద్దీన్,ఏరియా సేవా కార్యదర్శి ఎస్.కె షాకిరా,ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా పలువురు స్టాల్ ను సందర్శించారు.

సామ శ్రీనివాసరెడ్డి,షేక్ అబ్దుల్ రవూఫ్, కోటా శ్రీనివాస్, శివాజీ ఏఐటీయూసీ నాయకులు వై రామ్ గోపాల్, వీరస్వామి, ఐ ఎన్ టి యు సి నాయకులు వెలగపల్లి జాన్, నారాయణ , సిఐటియు నాయకులు వి వెంకటరత్నం, ప్రసాద్ బి ఎం ఎస్ నాయకులు వీరమనేని రవీందర్ రావు, కోలా వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, మంగిలాల్, ఎండి అమీనుద్దీన్, షాబుద్దీన్, కలీం పాషా పర్వేజ్ , మెహబూబ్ జానీ,నయీామ్ ఖాన్, యాకూబ్ పాషా, ముజఫర్ ,షకీల్ ,మత పెద్దలు ముజాహిద్,మోహినుద్దీన్, ఇషాక్ ,మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు


VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులకు సన్మానం

## ఇండియన్ పీనల్ కోడ్ ఏర్పాటుకు 162 సంవత్సరాలు

**వైరా అక్టోబర్ 06 (విజయం న్యూస్):** ఇండియన్ పీనల్ కోడ్ ఏర్పడి 162 సంవత్సరాల అవుతున్న సందర్భంగా గురువారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా పోలీస్ స్టేషన్ లో పోలిస్ సిబ్బంది ని సన్మానం చేసి అవగాహన కార్యక్రమ నిర్వహించడం జరిగింది అని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ సర్వీసెస్ చైర్మన్ నంబూరి మధు అన్నారు. పోలీస్ స్టేషన్ లో క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన



కార్యక్రమంలో నంబురి మధు మాట్లాడుతూ 1860 అక్టోబర్ 6న భారతీయ శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) ప్రారంభమైంది అన్నారు.లార్డ్ మెకాలే నాటి లివింగ్ స్టోన్స్ అప్ లూసియానా,ఫ్రెంచి పీనల్ కోడ్ అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని ఇండియన్ పినల్ కోడ్ ని తయారు చేశారు అని పినల్ కొడ్ తయరు సమయంలో శిక్షలు విషయంలో అనాటి పెద్దలు, రాజులు,పండితులు, రాజులు అభిప్రాయలు కూడా పరిగణనలోకి తీసుకున్నరు అన్నారు. లార్డ్ మెకాలే తన అభిప్రాయాలకంటే నాటి భారతదేశ సాంఘిక, మత, సామాజిక వ్యవస్థలకు ,ఆచార్య వ్యవహారలకు విలువ ఇచ్చి లార్డ్ మెకాలే లిబీఇండియన్ పీనల్ కోడ్బీలి చిత్తుప్రతి తయారు చేశాడు.అప్పుడు తయారు చేసిన ఇండియన్ పీనల్ కోడ్ నేటికి చెక్కు చెదరలేదు అన్నారు. కొన్ని దేశాలు ఇండియన్ పినల్ కోడ్ చూసి వారి చాట్టలు తయారు చేసుకోవడం జరిగింది. ఇప్పుడు పోలిసు శాఖ ఈ చట్టాలను అమలు చేయడం వలన సమస్యలు పరిష్కారం అవుతున్నాయి అన్నారు, ఇండియన్ పినల్ కోడ్ వలన ప్రతి సమస్య



పరిష్కారం అవుతుంది అన్నారు,ఇండియన్ పీనల్ కోడ్ ఏర్పాటై నేటికీ 162 సంవత్సరాలు పూర్తి చేసుకునిన సందర్భంగా పీనల్ కోడ్ను అమలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అనంతరము వైరా సిఐ తాటిపాముల సురేష్,ఎస్సై శాఖముడి వీర ప్రసాద్ లకు శాలువా కప్పి సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు. రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు వై బుచ్చి రామారావు ,కాటేపల్లి రామకృష్ణ, ఏపురి రాజారావు చింతలపూడి వెంకటేశ్వరరావు పులి కృష్ణార్జునరావు రిషి వర్మా తాటిపూడి ఉపసర్పంచ్ సత్యానందం పోలీస్ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్,తలసాని..చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన..గోపాల మిత్రలు

**కల్లూరు అక్టోబర్ 06 (విజయం న్యూస్):** గోపాల మిత్రలకు వేతనాలు పెంచినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పశువర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ల చిత్రపటాలకి కల్లూరు మండలం లోని గోపాల్ మిత్ర సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం



చేయడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా..గోపాల్ మిత్రలుగా.విధులు నిర్వహిస్తున్న వీరిని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం వేతనాన్ని 8500 పెంచి వీరి సేవల్ని వినియోగించుకునే విధంగా 8500 అదనంగా ప్రభుత్వ ఉద్యోగస్తులతో పాటుగా 30% పిఆ ర్సి జత చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ని గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వ ర్లు,సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఖమ్మం పాటి అప్పారావు,బర్రె విజయ్ కుమార్, కోటేశ్వరరావు, రవికుమార్, వెంకటేశ్వర్లు, శివ, మాధవి,నాగిరెడ్డి,రమేష్,విజయ భాస్కర్, ప్రసాద్,హనుమంతు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రుల పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మట్టా దయానంద్, మువ్వా విజయ్ బాబు

- **కార్యక్రమాన్ని సక్సెస్ చేసిన కాటేపల్లి కిరణ్ దంపతులను శాలువాతో సన్మానించిన ఉత్సవ కమిటీ**

**కల్లూరు అక్టోబర్ 06 (విజయం న్యూస్):** కల్లూరు పట్టణం మధిర రోడ్డునందు ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రుల ముగింపు పూ జా కార్యక్రమంలో కమిటీ ప్రత్యేక ఆహ్వానం.. మేరకు ముఖ్యఅతిథులుగా హాజరైన తెరాసా నాయకులు మట్టా దయానంద్,మువ్వా విజయబాబు. మొదట కమిటీవారు టపాసులు కాలుస్తూ..డప్పు వాయిద్యాల నడుమ పూలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం హైటెక్ అయ్యగారు చేత ప్రత్యేక పూజ కార్యక్ర మం,తలపాగ, శాలువాతో ఘన సన్మానం చేశారు. నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు ప్రేమతో వడ్డించి అందర్నీ పేరుపేరునా పలక రించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధారా రామారావు,నాయకులు ఏనుగు సత్యం బాబు,ఆర్యవైశ్య సంగం జిల్లా కార్యదర్శి కాటేపల్లి కిరణ్,ఎనుముల రాము యాదవ్, ఆళ్లకుంట నరసింహారావు,ఉబ్బన శ్రీనివాస రావు,రేపాకుల రామకృష్ణ, బత్తుల రాము,జెట్టి ప్రహ్లాద్,మద్దిబోయిన నాగరాజ్, సంపాసాల వెంకటకృష్ణ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బండారి పెద్దిరాజు దశదినకర్మలకు హాజరైన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 06(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన బండారి పెద్దిరాజు (38) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి దశదినకర్మలకు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి, సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, టౌన్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కవులూరు వీరయ్య,ప్రధాన కార్యదర్శి పంగి సురేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,పోడియం నరేందర్,చుక్కపల్లి బాలాజీ, బెజ్జంకి కనకాచారి,తుపాకుల రవి,బిట్రా సాయిబాబ,పేరాల శ్రీనివాస్,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365






# ఘనంగా ముగిసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**వైరా అక్టోబర్ 06 (విజయం న్యూస్):** వైరా మండల వ్యాప్తంగా ప్రజలు దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు పలు గ్రామాల్లో దేవతా ప్రతిమలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు పాటు 9 అలంకరణలతో అమ్మవారిని దూప దీప నైవేద్యాలతో భక్తి భావనలతో మహిళలు భక్తి భావనతో కొలిచారు దాచాపురం గ్రామంలో మహిళలు ఆడపిల్లలు కోలాటాలతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు

గ్రామ గ్రామాల అన్నదానాలు నిర్వహించారు విప్పలమడక గ్రామంలో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు గురువారం సాయంత్రం గ్రామాలలోని బతుకమ్మలను ఊరేగింపుగా మహిళలు కోలాటాలతో నిమజ్జనానికి తరలించారు.

# జో డో పాదయాత్రలో పాల్గొనేవారు పేరు నమోదు చేసుకోండి



**కామేపల్లి అక్టోబర్ 6 (విజయం న్యూస్):** ఈనెల 24వ తేదీ అనంతరం రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ జోడో పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశిస్తున్న సందర్భంగా కామేపల్లి మండలం నుండి భారత్ జో డోలో పాల్గొనే మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, రాహుల్ అభిమానులు వారి యొక్క పాస్ ఫోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ పై ఫోన్ నెంబర్ రాసి రెండు రోజులలో మండల అధ్యక్షులకు, మండల కేంద్రంలోని భూక్య లాలు నాయక్ ఇంట్లో అంద చేయగలరని అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి కోరారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అమరేందర్ దంపతులు



**అశ్వాపురం,అక్టోబర్ 06(విజయం న్యూస్):** మండల పరిధిలోని పాలవాగు సమీపంలో వెలసిన శ్రీ సమర్ధ సద్గురు సాయినాథ్ ఆలయం నందు విజయదశమి ని పురస్కరించుకొని గురువారం నాడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్, క్రిష్ణవేణి దంపతులు మండల ప్రజలు సుభీక్షంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ఆలయానికి వెళ్ళిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.




# సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన జెడ్పిటిసి సులక్షణ

**అశ్వాపురం,అక్టోబర్ 06(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని మంచికంటి నగర్ సమీపంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు చిలకా వెంకట్రామయ్య ఏర్పాటు చేసిన వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ ,మండల బీఆర్ఎస్ అద్యక్షుడు కోడి అమరేందర్ లు గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసినట్లుగానే విజయ పథంలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి, గద్దల రామకృష్ణ, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, గద్దల రామకృష్ణ, నయీమ్, నజీర్ సోను తదితరులు పాల్గొన్నారు.

# 49వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 06(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి “2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ పరిహారం” అందించాలని లేదా




పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 49వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కూర్చున్నవారు కెవి రమణ, కుంజా వెంకటరమణ,ఎస్కే గౌస్య బేగం,గనెబోయిన కోటేశ్వరి,ల ఎస్ కే నవాబి,ఎస్కే నజీరుద్దీన్,హెూటల్ రెడ్డి,బండ్ల శ్రీను తదితరులు

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి నగదు సహాయం

**అశ్వాపురం, అక్టోబర్ 6, (విజయం న్యూస్):** మండల పరిధిలోని ఆమెర్ద గ్రామ పంచాయతీ అంబేద్కర్ నగర్‌కు చెందిన కొడారి వెంకటమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కొప్పుల శ్రీనివాస్



పరామర్శించారు.

అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త శివకామేశ్వరి గ్రూప్స్ అధినేత దోసపాటి విచ్చేశ్వరరావు చేతుల మీదుగా 3 వేల రూపాయలు 25 కేజీల రైస్ బ్యాగ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దల నాగేశ్వరరావు, ఇసంపల్లి కృష్ణ, కాలువ సంసోను, మేకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.